మెయిన్
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 152
పేజీలు : 3
శనివారం 27 డిసెంబర్, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

ఢిల్లీ హైకోర్టు ఎదుట ఐద్వా నిరసన

టీ మీడియా, డిసెంబర్ 26,న్యూఢిల్లీ :

నిందితుడు కుల్దీప్ సెంగార్ శిక్షను రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఢిల్లీ హైకోర్టు ఎదుట శుక్రవారం ఐద్వా ఆందోళన చేపట్టింది. ఐద్వా నేత యోగితా భయాన, ఉన్నావో బాధితురాలి తల్లి సహా పలువురు ఐద్వా నేతలు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఉన్నావో కేసులో దోషిగా తేలిన బిజెపి మాజీ ఎమ్మెల్యే కుల్దీప్ సెంగార్ జైలు శిక్షను రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. 'రేపిస్టులను రక్షించడం ఆపండి' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు. తన కుమార్తెకు జరిగిన అన్యాయానికి నిరసన తెలిపేందుకు వచ్చానని ఉన్నావో బాధితురాలి తల్లి మీడియాతో పేర్కొన్నారు. మొత్తం హైకోర్టును నిందించనని, ఇద్దరు జడ్జీలు తమ నమ్మకాన్ని దెబ్బతీశారని అన్నారు. గతంలో జడ్జీలు నిందితునికి శిక్ష విధించి తమ కుటుంబానికి న్యాయం చేశారని, కానీ ఇప్పుడు బెయిల్ మంజూరు చేయబడిందని అన్నారు. తమ కుటుంబానికి జరిగిన అన్యాయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు.

మార్గం మళ్లించి ఎస్ఎల్‌బీసీ తవ్వకాలు

జనవరి నుంచి 'అడ్వాన్స్‌డ్' విధానంలో పనులు

ఘటనా స్థలానికి 100 మీటర్ల దూరం నుంచి మరో దారి

టీ మీడియా, డిసెంబర్ 26,హైదరాబాద్ బ్యూరో:

ఎస్ఎల్‌బీసీ (శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ) తవ్వకాలకు సంబంధిత అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో దోమలపెంట ఇన్‌లెట్‌లో జరిగిన ప్రమాదం గురించి తెలిసిందే. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ ఇప్పుడిప్పుడే పనులకు అడుగులు పడుతున్నాయి. టీబీఎం (టన్నెల్? బోరింగ్ మిషన్) విధానంలో కాకుండా కొత్త పద్ధతిలో చేపట్టాలని తాజాగా నిర్ణయించారు.

సవాళ్లను అధిగమించేలా

దోమలపెంట ఇన్‌లెట్ వైపు 13.95 కిలో మీటర్ల వద్ద ప్రమాదం జరిగిన చోట తవ్వకం ప్రస్తుతం పెద్ద సవాలే. సొరంగ మార్గం ఉపరితలంలో నీటి ప్రవాహాలు, భూఫలకల అమరిక సంక్లిష్టంగా, ఇబ్బందికరంగా ఉన్నట్లు ఇటీవల నిర్వహించిన హెలీబోర్న్ ఎలక్ట్రోమాగ్నటిక్ సర్వేలో ప్రాథమికంగా గుర్తించారు. ఇబ్బందులను అధిగమిస్తూ పనులను త్వరగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. టన్నెళ్లలో అనుభవం ఉన్న భారత ఆర్మీ అధికారులు హర్పాల్‌సింగ్, పరీక్షిత్ మెహ్రోల పర్యవేక్షణలో ఈ సొరంగం పనులు జరగనున్నాయి.

100 మీటర్ల వెనక నుంచి :

ఎస్సెల్బీసీ ఇన్‌లైట్ వైపు ప్రమాద స్థలం వద్ద షీర్ జోన్ ఉండటంతో అక్కడ తవ్వకాలకు ఏ మాత్రం అవకాశం లేదు. ఆ ప్రాంతాన్ని నిషేధించి, మూసివేశారు కూడా. కొంత భాగం టన్నెల్ బోరింగ్ మిషన్(టీబీఎం)ను అక్కడే వదిలేశారు. ఇప్పుడు ఆ ప్రాంతాన్ని తప్పించి 13.95 కిలో మీటర్ల పాయింటుకు 100 మీటర్ల వెనక నుంచి ఎడమ వైపు మరో మార్గంలో టన్నెల్ తవ్వాలని నిర్ణయించారు. ప్రమాద స్థలం తర్వాత టన్నెల్? అలైన్‌మెంటుకు కలుపుతారు.



మిగిలింది 9 కిలో మీటర్లు మాత్రమే

మొత్తం సొరంగం పొడవు 43.931 కిలో మీటర్లు కాగా, ఇన్‌లెట్ వైపు 13.936 కిలో మీటర్లు, ఔట్‌లెట్ వైపు 20.435 కిలో మీటర్లను ఇప్పటికే పూర్తి చేశారు. ఇంకా 9.533 కిలో మీటర్లను మాత్రమే తవ్వాల్సి ఉంది. 2027 డిసెంబరు నాటికి మొత్తం పనులు పూర్తయ్యేలా ప్రభుత్వ యంత్రాంగం లక్ష్యం పెట్టుకుంది.

పర్యావరణానికి హాని కలగకుండా

అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ విధానం (ఏటీఎం)లో ఈ సొరంగాన్ని తవ్వనున్నారు. దాదాపు డ్రిల్లింగ్ బ్లాస్టింగ్ విధానం మాదిరే నల్లమల అడవులు, పర్యావరణం, వన్యప్రాణులకు హాని కలగకుండా సైలెంట్ బ్లాస్టింగ్, తక్కువ వైబ్రేషన్, పొగ, దుమ్ములను త్వరగా నియంత్రించి పనులు చేపట్టనున్నారు. తవ్విన మట్టి, రాళ్లు, శిథిలాలు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

15 రోజుల్లోనే సర్వే ఫలితాలు

ఎన్‌జీఆర్ఐ (నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) ఆధ్వర్యంలో నిర్వహించిన హెలీబోర్న్ సర్వే పూర్తి ఫలితాలు 15 రోజుల్లో వచ్చే అవకాశం

ఉంది. వీటి ఆధారంగా ఎక్కడెక్కడ ప్రమాదకర షీర్ జోన్లు ఉన్నాయి? ఆయా చోట్ల ఏ విధంగా ముందుకెళ్లాలనే దానిపై నిపుణులు, ఉన్నతాధికారులు ఒక నిర్ణయానికి వస్తారు.మన్నెవారిపల్లి ఔట్‌లెట్ వైపున్న టీబీఎం మిషన్?ను పూర్తిగా కత్తిరించి ఆ సామగ్రి బయటకు తీస్తున్నారు.కాంట్రాక్టరుకు నీటి పారుదల శాఖ ఈఈ, ఆ సంస్థలకు చెందిన ప్రతినిధి జాయింట్? ఖాతా ద్వారా బిల్లులు చెల్లించాలని భావిస్తున్నారు.3 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు : అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ పద్ధతిలోనూ పరిమిత డ్రిల్లింగ్, బ్లాస్టింగ్‌ను చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం సొరంగం లోపల రోజుకు మూడు నుంచి నాలుగు వేల క్యూసెక్కుల నీటి ఊట బయటకు వస్తోంది. దీన్ని ఎప్పటికప్పుడు తొలగిస్తూ తవ్వకాలు చేపట్టాల్సి ఉంది. అయితే, భూమి పొరలు అంత భద్రంగా లేని (షీర్ జోన్) ప్రాంతాల్లో ఉన్నట్లు ఎలక్ట్రోమ్యాగ్నటిక్ సర్వేలో గుర్తించిన సమాచారాన్ని భౌతికంగా పోల్చుకుంటూ తవ్వకాలను జాగ్రత్తగా చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సొరంగం పూర్తయితే 3 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. దీంతో ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి, పాలమూరు జిల్లాలకు బహుళ ప్రయోజనం చేకూరుతుంది.

తెలంగాణ రైతుభరోసా పథకం

- ఆ-దుష్ప్రచారాన్ని నమ్మొద్దు : ప్రభుత్వం

టీ మీడియా, డిసెంబర్ 26,హైదరాబాద్ బ్యూరో:

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రైతు భరోసా పథకాన్ని నిలిపివేస్తున్నారంటూ సోషల్ మీడియా వేదికగా జరుగుతోన్న ప్రచారాన్ని ప్రభుత్వం ఖండించింది. ఇందులో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ఇలాంటి వార్తలు పూర్తిగా నిరాధారం, అవాస్తవం, దురుద్దేశంతో కూడినవేనని పేర్కొంటూ తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన ఫ్యాక్ట్ చెక్ విభాగం సోషల్? మీడియా'ఎక్స్'లో పోస్టు పెట్టింది. ఆ పోస్టులో ఏముందంటే?రైతుభరోసా పథకాన్ని నిలిపివేయట్లేదు : రైతు భరోసా కింద తెలంగాణలో దాదాపు 65 లక్షల మందికి పైగా అన్నదాతలు లబ్ధి పొందుతున్నారని, ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయడంలేదని ఫ్యాక్ట్? చెక్? విభాగం పేర్కొంది.ప్రస్తుతం సంబంధిత జిల్లా కమిటీలు నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేవిధంగా చూసేందుకు క్షేత్రస్థాయి వెరిఫికేషన్ నిర్వహిస్తున్నట్లుగా వెల్లడించింది. అలాగే, ఆర్థిక శాఖ సైతం లబ్ధిదారులకు చెల్లింపులు చేసేందుకు వారి జాబితాను సిద్ధం చేసి తిరిగి తనిఖీ కూడా నిర్వహిస్తోందని ఫ్యాక్ట్? చెక్? విభాగం పోస్టు చేసింది. రైతు భరోసా నిలిపివేస్తున్నారన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పేర్కొంది. ఇది లబ్ధిదారులను తప్పుదోవ పట్టించేదిగా ఉందని ఎక్స్?లో చేసిన పోస్టులో తెలిపింది.

శాటిలైట్ మ్యాపింగ్ గురించి

ప్రభుత్వ ఫ్యాక్ట్? చెక్? విభాగం తెలిపిన వివరాల ప్రకారం వాణిజ్య వినియోగంలో ఉన్న భూములకు సంబంధించి రైతు భరోసా పథకం ప్రయోజనాలు పొందుతున్న వారిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు ప్రొఫెసర్? జయశంకర్ తెలంగాణ వ్యవసాయ వర్సిటీ జర్మన్ టెక్నాలజీ సాయంతో 'శాటిలైట్ మ్యాపింగ్?'ను నిర్వహిస్తోంది. 2024లో చేపట్టిన ఒక గ్రౌండ్ సర్వే ప్రకారం దాదాపు నాలుగు లక్షల ఎకరాల భూమి ముఖ్యంగా హైదరాబాద్ నగరం చుట్టుపక్కల, ఓఆర్ఆర్(ఔటర్ రింగు రోడ్డు), ఆర్ఆర్ఆర్ పరిధిలో వాణిజ్య వినియోగంలో ఉంది. ఈ మ్యాపింగ్ ప్రక్రియ ద్వారా ప్రతి లబ్ధిదారుడి వద్ద ఎంత భూమి సాగు విస్తీర?ంలో ఉందనేది నిర్ధారించొచ్చు.

అర్హులైన వారందరికీ రైతుభరోసా

రైతు భరోసా ప్రయోజనం పొందుతున్న భూమి రియల్ ఎస్టేట్ వెంచరా? కొండా, రోడ్డా, ఫాంహౌసా అనే విషయాన్ని ధ్రువీకరించేందుకు కూడా ఈ శాటిలైట్

మిగతా 3లో..

శాంతిభద్రతల విషయంలో రాజీలేదు

- తప్పు చేసిన ఒక్కర్నీ వదిలిపెట్టం
- పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు

టీ మీడియా, డిసెంబర్ 26,తిరుపతి :

రాజకీయాల మాటున అరాచకాలు చేసి, దాన్ని ప్రభుత్వ చేతగాని తనంగా చూపించే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అలాంటి రాజకీయ నేరస్థుల పట్ల అత్యంత కఠినంగా ఉండాలని పోలీసులకు సూచించారు. హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాతో కలిసి తిరుపతి జిల్లా నూతన పోలీసుస్టేషన్‌ను చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఠాణా అత్యాధునికంగా ఉందని ప్రశంసించారు. తిరుపతిని నేరరహిత జిల్లాగా మార్చాలన్నారు. దేశ, విదేశాల నుంచి తిరుమలకు వచ్చే భక్తులకు పూర్తి రక్షణ కల్పించాలన్న సీఎం, వైకుంఠ ఏకాదశి సంధర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. పోలీసింగ్‌లో ఆధునిక సాంకేతికతను విరివిగా వినియోగించాలని సూచించారు.భక్తుల్లో ధైర్యం నింపేలా పోలీసుల విధులు : తిరుమలకు వచ్చే యాత్రికులకు

భద్రత కల్పిం చడంలో రాజీ లేదని సీఎం చంద్రబాబు తెలిపారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల్లో ధైర్యం నింపేలా పోలీసులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాడవద్దని దిశానిర్దేశం చేశారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సాంకేతికతను వినియోగించుకుని ఎలాంటి ఘటనలు జరగకుండా నియంత్రించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. డ్రోన్స్ ద్వారా పెట్రోలింగ్ చేస్తే విజువల్స్ ఆధారాలుగా మారతాయని ఇన్విజిబుల్ పోలీస్, విజిబుల్ పోలీసింగ్ ఉండాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

పోలీసుల సేవల పట్ల ప్రజల్లో గౌరవం

ప్రపంచంలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రం తిరుపతి అని కలియుగ వైకుంఠంగా పిలిచే తిరుమలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు పూర్తి రక్షణ కల్పించడం ద్వారా పోలీసులు అందించే సేవల పట్ల ప్రజల్లో గౌరవం పెరుగుతుందన్నారు. ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతిలో సురక్షితంగా ఉంటామన్న భావన ప్రజలు, భక్తుల్లో కలిగేలా పోలీసులు సేవలు ఉండాలన్నారు.

శాంతిభద్రతల విషయంలో రాజీపడేదే లేదు

2019-24 మధ్య పాలకులు శాంతిభద్రతలు భ్రష్టు పట్టించారని తిరుమల, తిరుపతిలో భక్తుల మనోభావాలు దెబ్బతినేలా ప్రవర్తించారని సీఎం చంద్రబాబు తెలిపారు. తాము అధికారంలో, ప్రతిపక్షంలో ఉన్నా శాంతిభద్రతల్ని చేతుల్లోకి తీసుకోలేదన్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీపడేదే లేదని సీఎం పునరుదాటించారు. రోడ్లు బ్లాక్ చేయటం, రప్పా రప్పా లాడించటం ఏమిటో ఎవరికీ అర్థం కావటం లేదని అన్నారు.పోస్టర్ల వద్ద కత్తులతో జంతు బలి చేసి ఫ్లెక్సీలపై రక్తం చల్లి సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేస్తారా? అని సీఎం ప్రశ్నించారు. రప్పారప్పా అంటూ కొందరు రెచ్చిపోతున్నారని వైఎస్సార్సీపీని ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించారు. పుట్టినరోజు వేడుకల పేరిట జంతుబలులు ఇచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. నేరాలు చేసే వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, తప్పు చేసిన ఏ ఒక్కర్నీ వదిలిపెట్టేది లేదని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

మిస్ టీన్ తెలంగాణగా ప్రీతియాదవ్

- కిరీటాన్ని గెలుచుకున్న భద్రాచలం యువతి

టీ మీడియా, డిసెంబర్ 26, భద్రాచలం:

అందం, విశ్వాసం, ప్రతిభ , ఉద్దే శ్యాన్ని జాతీయ వేదికపై జరుపుకునే జైపూర్‌లో ఈ నెల 19 నుంచి 21 వరకు ఎంతో వైభవంగా జరిగిన ఫరెవర్ మిస్ టీన్ ఇండి యా గ్రాండ్ ఫినాల్‌లో భద్రాచలం చెందిన ప్రీతి యాదవ్ గెల్చుకుంది. రాయల్ ఆర్చిడ్, జైపూర్ అధికారిక స్టూడియోలతో సహా ప్రీమియం వేదికల ద్వారా ఈ ప్రదర్శనను విజయవంతంగా నిర్వహించారు.దేశం నలుమూలల నుంచి 10,000 కంటే ఎక్కువ దరఖాస్తులు రాగా వాటిని న్యాయ నిరే?తలు సమగ్రంగా పరిశీలించి 101 మంది పోటీకి ఎంపిక చేశారు. ముగింపు ప్రదర్శనలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన భద్రాచలానికి చెందిన పానీ పూరి వ్యాపారి ప్రకాష్ యాద వ్ కుమార్ కుమార్తె ప్రీతియాదవ్ ఫరెవర్ మిస్ టీన్ తెలంగాణ 2025 కిరీటాన్ని గెలుచుకుంది. విషయం తెలుసుకున్న పలువురు హర్షం వ్యక్తం చేశారు.

నెత్తురోడిన జాతీయ రహదారి

ప్రైవేట్ బస్సును ఢీ కొట్టిన కారు నలుగురు మృతి

టీ మీడియా, డిసెంబర్ 26,ఆళ్లగడ్డ:

నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల.. బత్తులూరు మధ్య ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారిలో తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో నలుగురు మృతి చెందగా మరో ఇద్దరు తీవ్ర గాయాలు కావడంతో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. మృతులు హైదరాబాద్ నిజాంపేటకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల మేరకు తిరుపతి నుంచి హైదరాబాద్ వెళ్తున్న టొయోటా క్వాలిస్

మిగతా 3లో..

పాలమూరు కార్యాచరణపై కేసీఆర్ దృష్టి

- నాలుగు జిల్లాల మాజీ మంత్రులతో కేసీఆర్ భేటీ

టీ మీడియా, డిసెంబర్ 26, సిద్దిపేట :

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు విషయంలో తదుపరి కార్యాచరణపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా ద దృష్టి సారించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, హైదరాబాద్ జిల్లాలకు చెందిన మాజీ మంత్రులతో కేసీఆర్ సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన నివాసంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేటీఆర్, హరీశ్‌రావు, మధుసూదనాచారి, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, జగదీష్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్?లు పాల్గొన్నారు.

అసెంబ్లీ సమావేశాల్లో వ్యూహాలపై

పాలమూరు%--%రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై ప్రజల్లో అవగాహన పెంచేలా గ్రామస్థాయి నుంచి ఉద్యమ కార్యక్రమాలు చేపట్టాలన్న అంశంపై నేతలు చర్చించారు. అలాగే బహిరంగ సభల నిర్వహణ,

మిగతా 3లో..

టార్గెట్ పూర్తి చేసేందుకు బలగాల స్కెచ్

- ముమ్మరమైన మావోయిస్టుల గాలింపు
- దండకారణ్యంలోకి చొచ్చుకెళ్తున్న భద్రతా బలగాలు

టీ మీడియా, డిసెంబర్ 26,ఢిల్లీ బ్యూరో :

కేంద్ర ప్రభుత్వం విధించిన గడువు మరో మూడు నెలలు మాత్రమే ఉండటంతో మిగిలిపోయిన మావోయిస్టుల పరిస్థితిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇంకా 95రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. నానాటికీ అడవుల్లోకి చొచ్చుకెళ్తున్న భద్రతా బలగాల నుంచి వారు ఎలా తప్పించుకుంటారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి దేశంలో వామపక్ష తీవ్రవాదం ఉనికి లేకుండా చేస్తామని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా మావోయిస్టులకు పెట్టనికోట లాంటి ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంపై భద్రతా బలగాలు దండెత్తిన సంగతి తెలిసిందే.

వ్యూహాత్మకంగా చుట్టుముడుతూ

ముఖ్యంగా ఛత్తీస్?గడ్? రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గత రెండేళ్లుగా దాదాపు 66 వేల మంది పైగా భద్రతా బలగాలను రంగంలోకి దింపింది. మావోయిస్టులకు లొంగిపోవడం తప్ప మరోమార్గం లేదని ప్రకటించి వారు ఆవాసం పొందుతున్న ప్రాంతాలను వ్యూహాత్మకంగా చుట్టుముడుతూ ముందుకు వెళ్తోంది. ప్రతి 5 కిలోమీటర్లకు ఒక క్యాంపు చొప్పున ఏర్పాటు చేసుకుంటూ ముందుకెళ్తోంది. ఇలా ఇప్పటివరకు దాదాపుగా 377 క్యాంపులు ఏర్పాటు చేసింది. గడిచిన ఏడేళ్లకాలంలో అత్యధికంగా ఈ ఏడాదే భారీ సంఖ్యలో 74 క్యాంపులు ఏర్పాటు చేసింది. 2019లో వీటి సంఖ్య కేవలం 24గా మాత్రమే ఉంది.

మిగిలిన వారంతా ఆ జిల్లాల్లోనే :

ఈ ఏడాది ఏప్రిల్‌లో మొత్తం 18 జిల్లాల్లో మావోయిస్టుల ప్రభావం ఉండగా అక్టోబరు నాటికి కేవలం బీజాపుర్, సుక్మా, నారాయణ్‌పుర్ (మూడు) జిల్లాలకు మాత్రమే పరిమితమయ్యారు. ఈ ఒక్క ఏడాదే 2 వేల మందికిపైగా మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోగా మరో వెయ్యి మంది వరకూ అరెస్టయ్యారు. 335 మంది ఎదురు కాల్పుల్లో చనిపోయారు. ఇంకా పోరాడగలిగే స్థాయిలో ఉన్నవారి సంఖ్య 500 కంటే ఉండక పోవచ్చని, వీరంతా ఈ మూడు జిల్లాల్లోనే ఉంటారని పోలీసులు అంచనాతో భావిస్తున్నారు. ఇందులోనే పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు.

20 కిలో మీటర్ల మేర గాలింపు

చుట్టూ ఉన్న క్యాంపులు, వాటిలో మోహరించిన పోలీసులు, నిరంతర గాలింపుల నుంచి తప్పించుకొనే అవకాశాలు మావోయిస్టులకు నానాటికీ సన్నగిల్లుతున్నాయి. ప్రతి క్యాంపు చుట్టూ 20 కిలోమీటర్ల మేర పోలీసుల గాలింపు జరుగుతూ ఉంది. దాంతో ఒకవేళ తప్పించుకునేందుకు బయటకొస్తే కచ్చితంగా వారు పట్టుబడే అవకాశం ఉంది. మరోవైపు ఈ మూడు జిల్లాల భౌగోళిక స్వరూపం కూడా అత్యంత క్లిష్టమైంది కావడంతో మావోయిస్టులకూ ఇక్కడ గట్టి పట్టుంది. వీటన్నింటి నేపథ్యంలో రాబోయే రోజుల్లో మరోమారు ఛత్తీస్‌గఢ్ కాల్పుల మోతతో దద్దరిల్లుతుందా? లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కేంద్ర కమిటీ సభ్యుడి ఎన్?కౌంటర్

మరోవైపు మావోయిస్టుల ఏరివేత కొనసాగుతూనే ఉంది. ఒడిశాలోని కొంధమాల్ జిల్లాలో నిన్న జరిగిన ఎదురు మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు గణేశ్? ఉయికే అలియాస్ హనుమంతు (69)తో పాటు మరో ఆరుగురిని భద్రతా బలగాలు హతమార్చాయి. గణేశ్ స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చందూరు మండలం పుల్లెంల. కొంధమాల్ జిల్లా చకాపద పోలీసుస్టేషన్ పరిధిలోని అడవుల్లో మావోయిస్టుల కదలికలపై ఇంటెలిజెన్స్ వర్గాల సమాచారంతో సంయుక్త భద్రతా బలగాలు (ఎస్ఓజీ, సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్) మొత్తం 23 బృందాలుగా ఏర్పడి అడవుల్లో ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి. గురువారం ఉదయం గంజాం జిల్లా సరిహద్దుల్లోని గస్మా అడవుల్లో ఎస్ఓజీ బలగాలు, మావోయిస్టుల మధ్య తీవ్రమైన ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి.

టొరంటోలో హత్యకు గురైన భారతీయ విద్యార్థి

టీ మీడియా, డిసెంబర్ 26,ఢిల్లీ బ్యూరో:



టొరంటో స్కార్‌బరో యూనివర్శిటీ ప్రాంగణం సమీపంలో 20ఏళ్ల భారతీయ డాక్టరేట్ విద్యార్థి హత్యకు గురైనట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. విద్యార్థిపై మంగళవారం కాల్పులు జరిగాయని, బాధితుడిని శివంక్ అవస్థిగా టొరంటో పోలీసులు గుర్తించారని అన్నారు. ఈ కేసును హత్యగా దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. నిందితుడు పరారీలో ఉన్నాడని, అతని గురించి వివరాలు అందించాల్సిందిగా స్థానికులను కోరినట్లు తెలిపారు. ఈ ఏడాదిలో టొరంటోలో ఇది 41వ హత్య కేసుగా పేర్కొన్నారు.మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు హైలాండ్ క్రీక్ ట్రైల్ మరియు ఓల్డ్ కింగ్‌స్టన్ రోడ్ ప్రాంతంలో ఒక వ్యక్తి గాయాలతో నేలపై పడి ఉన్నాడని సమాచారం అందినట్లు ఇన్‌స్పెక్టర్ జెఫ్ అల్లింగ్టన్ పేర్కొన్నారు. అధికారులు అక్కడికి చేరుకునే సమయానికే, తుపాకీ గాయంతో ఆ వ్యక్తి ఘటనా స్థలంలోనే మరణించినట్లు తెలిపారు. అనుమానితుడి వివరాలు విడుదల కాలేదని అన్నారు.విద్యార్థి విషాదకరమైన మృతి పట్ల టొరంటోలోని భారతీయ రాయబార కార్యాలయం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మృతుని కుటుంబసభ్యులతో సంప్రదింపులు జరుపుతున్నామని, అవసరమైన సహాయాన్ని అందిస్తోందని ఎక్స్‌లో పేర్కొంది.తమ క్యాంపస్ సమీపంలో జరిగిన ఘటనపై యూనివర్శిటీ విచారం వ్యక్తం చేసిందని టొరంటో విశ్వవిద్యాలయ స్కార్‌బరో క్యాంపస్ (యుటిఎస్‌సి) ప్రతినిధి తెలిపారు. అయితే అతను తమ క్యాంపస్ విద్యార్థి అన్న విషయాన్ని నిర్ధారించలేమని అన్నారు. క్యాంపస్ సేఫ్టీ బృందం, టొరంటో పోలీస్ సర్వీస్, అత్యవసర సేవా సిబ్బంది తక్షణ ప్రతిస్పందన, చర్యలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

గతవారం టొరంటోలో 30 ఏళ్ల భారతీయ మహిళ హిమాన్షి ఖురానా హత్యకు గురైన సంగతి తెలిసిందే. మిస్సింగ్ కేసు నమోదైన ఒకరోజు తర్వాత స్ట్రాచన్ అవెన్యూ మరియు వెల్లింగ్టన్ స్ట్రీట్ డబ్ల్యు ప్రాంతంలోని ఒక నివాసంలో శనివారం పోలీసులు ఆమె మృతదేహాన్ని గుర్తించారు. ఈ కేసులో నిందితుడు అబ్దుల్ గఫూరీపై ఫస్ట్ డిగ్రీ హత్యకు వారెంట్ జారీ చేశారు. గఫూరీ కూడా టొరంటో నివాసి అని పోలీసులు తెలిపారు.

బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌కు అల్లీపురం క్రీడాకారుడు

టీ మీడియా, డిసెంబర్ 26, ఆత్మకూరు:

మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలానికి చెందిన %%. కార్తీక్ ను శాలువతో సన్మానించి, "బాడ్మింటన్ కిట్" అందజేసిన దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మాజీ స్పోర్ట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి . డిసెంబర్ 20 వ తేదిన మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు యూనివర్సిటీ లో "సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ షటిల్ బాడ్మింటన్ ఎంపికలు" నిర్వహించిన సందర్భంగా చిన్నచింతకుంట మండలం అల్లీపురం గ్రామానికి చెందిన టి కార్తీక్ సన్నాఫ్ టి బాలనర్సింహ అను విద్యార్థి మహబూబ్ నగర్ లోని ఆదర్శ డిగ్రీ కాలేజ్ లో బి.కామ్ ఫైనల్ ఇయర్ చదువుతూ బాడ్మింటన్ పోటీలలో పాల్గొని వరుసగా (3) ఫుల్ జట్లతో తలపడి గెలుపొంది, వచ్చే నెల జనవరి 03 నుండి 06 వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ జిల్లాలోని కే ఎల్ ఈ ఎఫ్ దీమేడ్ యూనివర్సిటీ లో జరగబోయే "సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ నేషనల్స్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్" పోటీలకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా హైదరాబాద్ లోని దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గారి నివాసంలో టి. కార్తీక్ ను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మాజీ స్పోర్ట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి అభినందించి, శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 05 మండలాలకు అందుబాటులో గల మారుమూల గ్రామమైన అల్లీపురంలో నిర్మించిన "అల్లీపురం ఇందిరమ్మ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం" లో టి. కార్తీక్ ప్రాక్టీస్ చేసి, మొట్ట మొదటిసారిగా ఆ గ్రామం నుండి "సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ నేషనల్స్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్" పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని పేర్కొంటూ.. క్రీడల్లో ప్రావీణ్యత ఉన్న నీరుపేద క్రీడాకారులకు మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారు స్పష్టం చేస్తూ.. "సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ నేషనల్స్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్" పోటీలలో గెలుపొంది, మీయొక్క తల్లిదండ్రులకు, అల్లీపురం గ్రామానికి, మన జిల్లాకు మరియు మన రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అల్లీపురం గ్రామ మాజీ సర్పంచ్ యం.రఘువర్ధన్ గౌడ్ మరియు కౌకుంట్ల మండలం బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

సిద్ధమవుతున్న పందెం కోళ్లు

టీ మీడియా, డిసెంబర్ 26, ముదినేపల్లి :

సంక్రాంతిని పురస్కరించుకుని పండుగ మూడు రోజులు పందేలు జోరుగా నిర్వహించేందుకు ముదినేపల్లి మండలంలోని పందేల నిర్వాహకులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే గ్రామాల్లో అడపాదడపా ముసుగు కోడి పందేలు మొదలయ్యాయి. ముదినేపల్లి మండలంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బరిలో దింపేందుకు కోడి పుంజులను భారీగా పెంచుతున్నారు. కోడి పందేల రాయుళ్లు నాలుగు నెలలుగా పుంజులను పెంచే పనిలో నిమగ్నమయ్యారు. కూటమి ప్రభుత్వం సంక్రాంతి సంబరాలకు అనుమతి ఇస్తుండటం, సంబరాల పేరుతో విచ్చలవిడిగా కోడి పందేలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పోలీసుల భయం లేకుండా సంక్రాంతి సంబరాల్లో పందేలు వేసే అవకాశం ఉండటంతో గ్రామగ్రామాన పందెం పుంజులను భారీగా పెంచుతున్నారు. ఇప్పటికే పలు గ్రామాల్లో కోడిపందేల బరులు సిద్ధం చేసే పనుల్లో పందెంరాయుళ్లు నిమగ్నమయ్యారు. మండలంలో గురజ, పెదపాలపర్రు, పెయ్యేరులోని వైఎస్ఆర్ కాలనీ, వాడవల్లి తదితర గ్రామాల్లో ప్రత్యేకంగా షెడ్లను ఏర్పాటు చేసి కోడి పుంజులను పెంచుతున్నారు. ఒక్కో వ్యక్తి 20 నుంచి 50 పుంజులను ప్రత్యేక షెడ్డుల్లో ఉంచి పర్యవేక్షిస్తున్నాడు. ఇలా మండలంలో సుమారు 300 పుంజులు తయారవుతున్నట్లు తెలుస్తోంది. ఒక్కో పుంజు రూ.20 వేల నుంచి రూ.50 వేల వరకు ధర పలుకుతుందని నిర్వాహకులు చెబుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో కోడిపుంజుల అమ్మకాలు, కొనుగోళ్లు ఊపందుకున్నాయి. పుంజు సామర్థ్యాన్ని బట్టి రూ.ఐదు వేల నుంచి రూ.25 వేలకు పైగా ధర పలుకుతోంది. కోడిపందేలు, జూదం సాగనివ్వబోమని ఓ వైపు పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ పందేల పండుగ నిర్వహించేందుకు పందెంరాయుళ్లు ఇప్పటికే సమాయాత్తమవుతున్నారు.

స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో సమావేశం

టీ మీడియా, డిసెంబర్ 26, పెబ్బేరు:

శుక్రవారంస్వచ్ఛంద సంస్థ అయిన ఆర్ డి ఎస్ ప్రతినిధి దివ్య ఈరోజు తోమాలపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఉప సర్పంచ్ ను కలవడం జరిగింది ఈ సందర్భంగా గ్రామంలోని బాల్యవివాహాల పైన బాల కార్మికుల పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది దీనికి గ్రామపంచాయతీ సహకారం అవసరం అని కోరడం జరిగింది విషయంపై సానుకూలంగా స్పందించిన సర్పంచ్ అశోక్ కుమార్ ఇలాంటి విషయాల్లో మేము సంపూర్ణ సహకారం అందిస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశోక్ కుమార్ ఉప సర్పంచ్ రాంబాబు గ్రామ అధ్యక్షులు బోరింగ్ శ్రీనివాసులు5 వవార్డ్ మెంబర్ ఉమేష్ గౌడ్ యాత్ అధ్యక్షులు శివకుమార్ మాజీ వార్డ్ సభ్యులు మహేష్ బాబు జి కే అశోక్ గుడిసె గణేష్, గుడిసె చిన్నమ్మ గారు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ హైవేపై ట్రాఫిక్ జామ్

టీ మీడియా, డిసెంబర్ 26,హైదరాబాద్:

వరస సెలవుల రావడంతో జనం సొంత ఊళ్లకు బయలుదేరారు. శుక్రవారం తెల్లవారుజామునుంచే అబ్దుల్లాపూర్‌మెట్ సమీపంలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై(భారీ ట్రాఫిక్ జామ్ అయింది. ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ నుండి విజయవాడ వైపు వాహనాల రాకపోకలు నెమ్మదిగా సాగాయి. కార్లు, బస్సులు, ట్రక్కుల పొడవైన వరుసలు కిలోమీటర్ల మేర విస్తరించాయి. కొన్ని చోట్ల తాము గంటకు పైగా ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుపోయామని ప్రయాణికులు తెలిపారు. జరుగుతున్న రహదారి విస్తరణ పనుల కారణంగా కీలక ప్రదేశాలలో రహదారి ఇరుకుగా మారి, ట్రాఫిక్ రద్దీకి కారణమవుతోంది. విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్తో వాహనదారుల ఇబ్బంది పడుతున్నారు.

యాదగిరిగుట్టలో భక్తుల రద్దీ

టీ మీడియా, డిసెంబర్ 26,యాదగిరిగుట్ట :

వరస సెలవులు రావడంతో తెలుగురాష్ట్రాల్లోని ఆలయాలకు భక్తులు పోటెత్తుతున్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ పెరిగింది. వరస సెలవులు రావడంతో గుట్టకు భక్తుల తాకిడి పెరిగిందని అధికారులు తెలిపారు. లక్ష్మీనరసింహస్వామి ధర్మదర్శనానికి దాదాపు మూడు గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 2 గంటల సమయం పడుతుంది. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. అటు శ్రీశైలం ఆలయానికి కూడా భక్తుల తాకిడి పెరిగింది. శుక్రవారం వేకువజాము నుంచే క్యూలైన్ లో భక్తులు వేచి ఉన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా క్యూలైన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనానికి 4 గంటల సమయం పడుతోందని ఆలయ అధికారులు వెల్లడించారు.

గడువులోగా ప్రాపర్టీ వివరాలివ్వండి

టీ మీడియా, డిసెంబర్ 26, న్యూఢిల్లీ:

ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఆఫీసర్లకు .. ఇవాళ కేంద్రం హెచ్చరిక చేసింది. నిర్దేశిత గడువు లోగా తమ ప్రాపర్టీ వివరాలను వెల్లడించాలని, లేదంటే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కేంద్రం తన ఆదేశాల్లో తెలిపింది. వివరాలు పొందుపరచడంలో జాప్యం జరిగితే ప్రమోషన్లు కోల్పోయే అవకాశం ఉన్నట్లు అధికారిక ప్రకటనలో ప్రభుత్వం పేర్కొన్నది. వార్షిక స్థిరాస్తి వివరాలను వచ్చే ఏడాది జనవరి 31వ తేదీలోగా వెల్లడించాలని ఐఏఎస్ ఆఫీసర్లకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.పే నిబంధనలు వర్తించాలంటే ఐపీఆర్ ఫైలింగ్ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం తన ఆదేశాల్లో తెలిపింది. పర్సనల్ అండ్ ట్రైనింగ్ శాఖ (డీఓపీటీ) .. జనవరి 2017 నుంచి ఐఏఎస్ ఆఫీసర్ల కోసం ఆన్‌లైన్ ఐపీఆర్ ఫైలింగ్‌కు అవకాశం కల్పించింది. స్పారో మాడ్యూల్‌లో ఆ ప్రక్రియ చేపట్టారు. అయితే జనవరి 31వ తేదీన ఆన్‌లైన్ మాడ్యూల్ ముగిసిపోతుందని, ఐఏఎస్‌లు అందరూ నిర్దేశిత గడువులోగా తమ ఐపీఆర్ ఫైల్ చేయాలని అన్ని రాష్ట్రాల సెక్రటరీలు, చీఫ్ సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేశారు.

సెంగర్‌కు బెయిల్‌తో నా కుటుంబానికి ముప్పు

- ఉన్నావ్ అత్యాచార బాధితురాలు



టీ మీడియా, డిసెంబర్ 26, ఉన్నావ్ :

అత్యాచార కేసులో దోషిగా తేలి, జీవిత ఖైదు అనుభవిస్తున్న కుల్దీప్ సెంగర్ శిక్షను దిల్లీ న్యాయస్థానం నిలిపివేయడంపై బాధితురాలు స్పందించింది. దోషి కుల్దీప్ సెంగర్ జీవిత ఖైదును నిలిపివేయడం పట్ల తాను భయపడనని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టుపై తనకు పూర్తి విశ్వాసం ఉందని, అందుకే న్యాయం కోసం దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని తెలిపింది. ఈ కేసులో దిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పు సందేశాన్ని బహిరంగంగా ప్రశ్నించడానికే హైకోర్టు వెలుపల నిరసనలు చేపడుతున్న ప్రదేశానికి వెళ్లానని చెప్పింది. ఈ మేరకు మీడియాతో ఉన్నావ్ అత్యాచార బాధితురాలు వ్యాఖ్యానించింది.

'సుప్రీంకోర్టుపై నాకు పూర్తి నమ్మకం ఉంది'

"దేశ పౌరురాలిగా ప్రశ్నించే హక్కు నాకు, ప్రజలకు ఉంది. దోషి కుల్దీప్ సెంగర్ బెయిల్ ఉత్తర్వు నా కుటుంబ భద్రత, జీవనోపాధిని ప్రమాదంలో పడేసింది. ఈ ఉత్తర్వు నాకు, నాలాంటి చాలా మంది మహిళలను బోనులో బంధించింది. ఈ బెయిల్ ఉత్తర్వు నా కుటుంబానికి ముప్పు కలిగిస్తుంది. నా భర్త కూడా తన ఉద్యోగాన్ని కోల్పోయాడు. మేమేం చేయాలి? దిల్లీ హైకోర్టు ఆదేశాలను సుప్రీంకోర్టులో సవాల్ చేస్తాం. దేశ అత్యున్నత న్యాయస్థానంపై నాకు సంపూర? నమ్మకం ఉంది. సుప్రీంకోర్టు నాకు ఇంతకు ముందు న్యాయం చేసింది. మళ్లీ న్యాయం చేస్తుందని నేను విశ్వసిస్తున్నాను" అని ఉన్నావ్ అత్యాచార బాధితురాలు అన్నారు.

సుప్రీంను ఆశ్రయిస్తామన్న బాధితురాలి తల్లి

మరోవైపు, అత్యాచార బాధితురాలు తల్లి సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. దోషి కుల్దీప్ సెంగర్?కు విధించిన జీవిత ఖైదు శిక్షను నిలిపివేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని చెప్పింది. ఉన్నావ్ అత్యాచార కేసులో దోషిగా తేలి, జీవిత ఖైదు అనుభవిస్తున్న కుల్దీప్ సెంగర్ శిక్షను దిల్లీ న్యాయస్థానం నిలిపివేయడాన్ని నిరసిస్తూ దిల్లీ హైకోర్టు వెలుపల ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ కార్యకర్తలు, సామాజిక కార్యకర్తలు నిరసనలు తెలుపుతున్నారు. ఈ నిరసన కార్యక్రమాల్లో అత్యాచార బాధితురాలు తల్లి పాల్గొంది. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేసింది.

కేంద్రంపై నిరసనకారులు విమర్శలు

హైకోర్టు వెలుపల పెద్ద సంఖ్యలో నిరసనకారులు గుమిగూడి 'కుల్దీప్ సెంగర్ జీవిత ఖైదు శిక్ష కొనసాగాలి', 'మహిళల గౌరవంతో ఆటలాడటం చెల్లదు' అనే నినాదాలు రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శించారు. 'బలాత్కారాలు చేసేవారికి రక్షణ ఇవ్వడం ఆపండి', 'నేరస్థులను రక్షించడం ఆపండి' అని నినాదాలు చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వంపై నిరసనల్లో పాల్గొన్న ఓ మహిళ విమర్శలు గుప్పించారు. "బీజేపీ ప్రభుత్వం లేదా కోర్టు దోషికి బెయిల్ ఎలా మంజూరు చేస్తుంది? వారు సెంగర్ బెయిల్‌ను రద్దు చేయాలి. లేదా ఈ ప్రభుత్వం దిగిపోవాలి" అని అసహనం వ్యక్తం చేసింది. హైకోర్టు వెలుపల ఆందోళనకారులు తమ నిరసనలను కొనసాగిస్తుండగా దిల్లీ పోలీసులు మైక్రోఫోన్ ద్వారా కీలక ప్రకటన చేశారు. దిల్లీ హైకోర్టు ముందు నిరసనలకు అనుమతి లేదని, అక్కడ ఆందోళనలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకవేళ నిరసనలు తెలపాలనుకుంటే జంతర్ మంతర్‌కు వెళ్లాలని సూచించారు.

దిల్లీ హైకోర్టు కీలక తీర్పు

ఉన్నావ్ అత్యాచార కేసులో ఇటీవలే దిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసులో దోషిగా తేలి, జీవిత ఖైదు అనుభవిస్తున్న బీజేపీ బహిష్కృత నేత కుల్దీప్ సెంగర్ శిక్షను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అలాగే సెంగర్?కు షరతులతో కూడిన బెయిల్?ను మంజూరు చేసింది. ఉన్నావ్ అత్యాచార కేసులో తనను దోషిగా నిర్ధరిస్తూ 2019లో ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును దిల్లీ హైకోర్టులో సవాల్ చేశారు సెంగర్. ఈ అప్పీల్ పెండింగులో ఉండటంతో దీనిపై తీర్పు వెలువడేంత వరకూ సెంగర్ శిక్షను సస్పెండ్ చేస్తున్నట్లు దిల్లీ హైకోర్టు తెలిపింది. నిందితుడు బాధితురాలి ఇంటి పరిధిలోకి వెళ్లకూడదని ప్రత్యక్షంగా, పరోక్షంగా బెదిరింపులకు పాల్పడవద్దని ఆదేశాలు జారీ చేసింది. ఈ షరతులను ఉల్లంఘిస్తే బెయిల్ రద్దు అవుతుందని హెచ్చరించింది.

బెల్టకు మరో పేరే సబ్ లీజు

- గ్రామాల్లో ఇక మద్యం ప్రవాహమే..
- అంతిమ లక్ష్యం ఆదాయం పెంపే

టీ మీడియా, డిసెంబర్ 26, అమరావతి :

మద్యం అమ్మకాల్లో రాష్ట్రప్రభుత్వం కొత్తగా తెరపైకి తీసుకొస్తున్న సబ్ లీజు షాపులపై చర్చ ప్రారంభమైంది. ఇప్పటి వరకు అనధికారికంగా నడుస్తున్న బెల్ట్ షాపులకు మరో పేరే సబ్జ్ షాపులుగా కొంతమంది అధికారులు అభివరి?స్తున్నారు. ఈ కొత్త విధానం ఖజానాకు అదనపు ఆదాయాన్ని సమకూర్చుకునేందుకేనన్న భావాన్ని కూడా వారు వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే హర్యానా రాష్ట్రంలో ఈ విధానంపై అధ్యయనం చేసి రాష్ట్రంలోనూ అమలులోకి తీసుకొచ్చేందుకు అధికారులు కసరత్తు ప్రారంభిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రయివేటు వ్యాపారులే మద్యం దుకాణాలు నడుపుతున్నారు. 2024-26 మద్యం పాలసీలో భాగంగా దాదాపు 3,700కు పైగా దుకాణాలు నడుస్తున్నాయి. అయితే అనధికారిక లెక్కల మేరకు ఇంతకు రెట్టింపు సంఖ్యలో బెల్ట్ దుకాణాలు కూడా గ్రామాల్లో నడుస్తున్నట్లు సమాచారం తాజాగా అనేక మద్యం దుకాణాలకు పర్మిట్ రూమ్లు కూడా ఇవ్వడంతో మద్యం విక్రయాలు ఊపందుకున్నాయి.

అదనపు ఆదాయం కోసమే..

ప్రస్తుతం హర్యానా రాష్ట్రంలో మద్యం సబ్ లీజ్ దుకాణాల విధానాన్ని అమలు చేస్తున్నారు. దీనివల్ల అక్కడి రాష్ట్ర ప్రభుత్వానికి అదనంగా ఆదాయం కూడా సమకూరుతోంది.అందుకే ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ద దృష్టి సారిస్తున్నట్లు సమాచారం. బెల్ట్ దుకాణాల ద్వారా బయట వారికి ఆదాయం వెళ్లిపోతోందని, సబ్ లీజ్ విధానం అమలు చేస్తే ఆ ఆదాయం కూడా ఖజానాకు వచ్చే అవకాశాలు ఉంటాయని అబ్కారీ అధికారులు భావిస్తున్నారు.కొత్తగా అమలు చేయాలని భావిస్తున్న సబ్ లీజ్పై హర్యానా రాష్ట్రంలో పూర్తి స్థాయి అధ్యయనం చేసిన అనంతరమే రాష్ట్రంలో అమలుపై ఆలోచన చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న పాలసీ వచ్చే ఏడాది అక్టోబర్ వరకు అమలులో ఉంటుంది. అందుకే దీనిపై అన్ని కోణాల్లో అధ్యయనం చేసిన తరువాత వచ్చే ఏడాది మద్యం పాలసీలో సబ్ లీజ్ విధానాన్ని కూడా ప్రవేశపెట్టాలని భావిస్తున్నారు.

రాంచీలో భారీ అగ్నిప్రమాదం

టీ మీడియా, డిసెంబర్ 26,రాంచీ :

జార్ఖండ్ రాజధాని రాంచీలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. శుక్రవారం ఉదయం పురానా అర్గోరా చౌక్ నుంచి కట్ల మోర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న అపార్ట్‌మెంట్‌లోని 12వ అంతస్తులో మంటలు చెలరేగాయి. మంటల ధాటికి పెద్దఎత్తున పొగలు వ్యాపించాయి. దీంతో నివాసితులు భయాందోళనలకు గురై ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కిందకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అయితే ప్రమాదానికి గల కారణాలు తెలియలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

టీ మీడియా, డిసెంబర్ 26, ములకలపల్లి:

పాత గంగారం పంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్ సోడే చైతన్య అశ్వారావుపేట నియోజక వర్గ ఎమ

అప్పుడు మామూళ్లు-ఇప్పుడు కూల్చివేతలు

• తలలు పట్టుకుంటున్న యజమానులు

టీ మీడియా, డిసెంబర్ 26, తిరుపతి :

భవన నిర్మాణం చేపడుతున్నప్పుడు ప్రాంతానికి అనుగుణంగా కొన్ని రూల్స్? ప్రకారం కట్టడం చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ నిబంధనలకు లోబడి పన్నులు చెల్లించాలి. తిరుపతిలోని న్యూ మారుతీనగర్‌లో ఇటీవల నిర్మిస్తున్న ఆరు అంతస్తుల భవనానికి ఇంకా పనులు పూర్తి కాకముందే సున్నం వేసి మున్సిపల్? కార్పొరేషన్? రెవెన్యూ విభాగాన్ని సంప్రదించి పన్ను కూడా వేసుకున్నారు. ఇప్పుడు ప్రణాళిక విభాగం అధికారులు వచ్చి నిబంధనలకు విరుద్ధంగా భవనం నిర్మించారని గోడలపై బీపీఎస్ (బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం) అని రాశారని ఇంటి యజమాని తెలుపతున్నారు. ఇలా ఈ ఒక్క భవనమే కాదు నగరంలో సుమారు 3 వేల ఇళ్లను గుర్తించిన అధికారులు బీపీఎస్ అని రాస్తున్నట్లు పలువురు తెలిపారు. ఇటీవల ప్రణాళిక విభాగపు అధికారులు నగరంలో ఎన్జీవో కాలనీలో ఓ భవనంపై అదనపు అంతస్తు నిర్మించారని గుర్తించారు. సెలవు రోజున సిబ్బందితో వెళ్లి పై అంతస్తును కూల్చి వేశారు. యజమాని బీపీఎస్ కోసం దరఖాస్తు చేసినా ఖాతరు చేయకుండా కూల్చేయడంతో ఆయన రూ. 15లక్షల నష్టపోవాల్సి వచ్చిందని వాపోయారు. ఈ రెండు ఉదాహరణలే తిరుపతి మున్సిపల్? కార్పొరేషన్? పట్టణ ప్రణాళిక విభాగం పని తీరుకు అద్దం పడుతున్నాయి. అక్రమ భవనాల విషయంలో తీసుకుంటున్న చర్యలు సరైనవే అయినా పునాదుల దశలో గుర్తించకుండా పూర్తయ్యాక రంగంలోకి దిగడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో అక్రమ భవనాలు పుట్టగొడుగుల్లా వెలిశాయని, ప్రభుత్వం వీటి విషయంలో కఠినంగా వ్యవహరిస్తుండటంతో ఇప్పుడు కూల్చివేతలు, బీపీఎస్ కోసం పరుగులు పెడుతున్నారని తెలుస్తుంది. అప్పుడు మామూళ్లు తీసుకొని ఇప్పుడు కూల్చివేతలు చేపట్టడంతో యజమానులు తలలు పట్టుకుంటున్నారు. పునాదుల



దశలో భవన నిర్మాణదారులను తప్పుదోవ పట్టించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన సొమ్ములో 10 శాతం తమకు ఇస్తే నిరభ్యంతరంగా ఇళ్లు కట్టుకోవచ్చని ఏమార్చుతున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి.

అప్పటి నేతలు, కార్పొరేటర్ల కనుసన్నల్లోనే

తిరుపతి నగర పాలక సంస్థ పరిధిలో పని చేసే పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు, ఉద్యోగులు ఒక మాఫియాగా మారి దందాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నగరంలో దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న భవనాలు, నిర్మాణ అనుమతులకు దరఖాస్తు చేయకుండానే అపార్ట్‌మెంట్‌లు, వాణిజ్య భవనాల నిర్మాణాలు శరవేగంగా జరిగిపోయాయి. అప్పటి నేతలు, కార్పొరేటర్ల అనుమతితో వేల సంఖ్యలో అనధికారిక భవనాలు వెలిశాయి. ఈ వ్యవహారంలో అప్పట్లో పని చేసిన ఓ పట్టణ ప్రణాళికాధికారి మాఫియాకు సారథ్యం వహించినట్లు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆయనపై విచారణకు ఆదేశించి బదిలీ చేశారు. అయినా తన కంచుకోటను కాపాడుకోవడానికి తనకు అనుకూలంగా ఉన్న అధికారుల్ని నగరపాలికకు రప్పించుకుని దందాలు సాగిస్తున్నట్లు పలువురు చెబుతున్నారు.

వీటికి బీపీఎస్ వర్తించదు

ప్రభుత్వ భూముల్లో చేపట్టిన నిర్మాణాలకువివాదాస్పద, యాజమాన్య హక్కు లేని భూముల్లోని నిర్మాణాలుఅర్బన్ ల్యాండ్ సీలింగ్, చెరువులు, వాగులు, కాలువలు ఆక్రమించి కట్టినవి. తీర ప్రాంత నియంత్రణ మండలి నిబంధనలకు విరుద్ధంగా చేపట్టినవి. అనుమతి పొందిన లేఔట్లలోని పార్కింగ్, ఓపెన్ స్పేస్, వినోద ప్రదేశాల్లో చేపట్టిన నిర్మాణాలు. 2025 ఆగస్టు 13 తర్వాత నిర్మించిన భవనాలకు బీపీఎస్ వర్తించదు.

విద్యుత్ షాక్ తో తండ్రి, కొడుకు మృతి

టీ మీడియా, డిసెంబర్ 26, చివ్వెంల:

ఇంటి నిర్మాణ పనుల సమయంలో విద్యుత్ షాక్‌కు గురై తండ్రి, కొడుకు మృతి చెందిన హృదయవిదారక ఘటన చివ్వెంల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఈ దురేటనతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం%కౌ% చివ్వెంల మండల కేంద్రంలోని 7జీ కాలనీలో నివాసం ఉంటున్న మాదాసు బుచ్చయ్య (48) ఇంటి నిర్మాణానికి సంబంధించి బుధవారం మట్టితోలింపు పనులు చేపట్టారు. గురువారం సాయంత్రం పిల్లర్లకు నీళ్లు కొట్టేందుకు ట్రాక్టర్ ట్యాంకర్‌ను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ట్యాంకర్‌కు అనుసంధానించిన మోటర్‌ను ఆన్ చేసి నీళ్లు కొడుతుండగా, అకస్మాత్తుగా నీటితో పాటు విద్యుత్ సరఫరా కావడంతో బుచ్చయ్య తీవ్ర విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. కొద్ది నిమిషాల వ్యవధిలో అక్కడికి చేరుకున్న అతని చిన్న కుమారుడు మాదాసు లోకేష్ (22) తండ్రి పరిస్థితిని గమనించకుండా ట్యాంకర్‌ను తాకడంతో అతడూ విద్యుత్ షాక్‌కు గురై నేలకూలిపోయాడు. స్థానికులు వెంటనే స్పందించి తండ్రి, కొడుకులను సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి అప్పటికే ఇద్దరూ మృతి చెందినట్లు నిర్ధారించారు. ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కొడుకు ఒకేసారి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విషాదకర ఘటన గ్రామ ప్రజలను తీవ్రంగా కలిచివేయగా, కాలనీ అంతటా శోకసంద్రం నెలకొంది.

సర్పంచ్, ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో నట్టల నివారణకు మందులు పంపిణి

టీ మీడియా,డిసెంబర్ 26 ,చిన్నంభావి:

మండల పరిధిలోని చిన్నమారురు గ్రామంలో గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్, ఉపసర్పంచ్ పింజరి భాష, ఆధ్వర్యంలో పశువైద్య శాఖ వారిచే మేకలకు, గొర్రెలకు, నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందరరేగా గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యులు అందించే నట్టల నివారణ మందులను ప్రతి ఒక్క యాదవ సోదరులు మేకలకు గొర్రెలకు మందులు వినియోగించుకోవాలనీ. అదేవిధంగా ప్రభుత్వం అందించే ఈ మందులను ప్రతి ఒక్కరు మేకలకు, గొర్రెలకు, అందించి ఎలాంటి రోగాలు రాకుండా ముందు జాగ్రత్త పడాలని ఈ సందరరేగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దూరి శంకర్, ఉప సర్పంచ్ పింజారి భాష, గ్రామ రైతులు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ గొల్ల బాలపీరు, యాదవ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

నల్లకుంటలో దారుణం

• అనుమానంతో భార్యను హత్య

టీ మీడియా, డిసెంబర్ 26.హైదరాబాద్:

అనుమానంతో కట్టుకున్న భర్తే తన భార్యను దారుణంగా హత్య చేశాడు. ఈ దారుణ ఘటన హైదరాబాద్ లోని నల్లకుంటలో చోటుచేసుకుంది. డిసెంబర్ 24న ఆ దంపతుల పిల్లల సమక్షంలో జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం, నల్గొండ జిల్లా హుజూరాబాద్‌కు చెందిన వెంకటేష్ అనే నిందితుడు తన భార్య త్రివేణిపై వారి నివాసంలో పెట్రోల్ దాడి చేశాడు. వారి కుమార్తె జోక్యం చేసుకోవడానికి ప్రయత్నించగా, నిందితుడు ఆమెను కూడా మంటల్లోకి తోసివేశాడని, దీంతో ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి. బాధితురాలి కేకలు విన్న స్థానికులు ఇంటికి చేరుకుని త్రివేణిని, ఆమె గాయపడిన కుమార్తెను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. త్రివేణి అక్కడికి చేరుకునే లోపే మరణించిందని వైద్యులు ప్రకటించగా, కుమార్తె స్వల్ప కాలిన గాయాలతో బయటపడింది. వెంకటేష్- త్రివేణి ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. వెంకటేష్ తన అనుమానాల కారణంగా త్రివేణిని తరచుగా వేధించేవాడని, దీనివల్ల వారి మధ్య పదేపదే గొడవలు జరిగేవని పోలీసులు తెలిపారు. వేధింపులను భరించలేక త్రివేణి ఇటీవల తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లింది. అయితే, వెంకటేష్ తన ప్రవర్తనను మార్చుకుంటానని వాగ్దానం చేసి, ఆమెను తిరిగి ఇంటికి రప్పించాడు. దురదృష్టవశాత్తు, ఆమె తిరిగి వచ్చిన కొన్ని రోజులకే అతను ఈ హత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన జరిగిన తర్వాత వెంకటేష్ అక్కడి నుంచి పారిపోయాడు, కానీ నేరం జరిగిన 12 గంటల్లోపే నల్లగుంట పోలీసులు అతడిని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు జరుగుతోంది.

అన్నివిషయాలు చెప్పాను

• ఆరా మస్తాన్

టీ మీడియా, డిసెంబర్ 26, హైదరాబాద్:

ఫోన్ ట్యాపింగ్ కేసులోఆరా మస్తాన్ విచారణ ముగిసింది. సిట్ అధికారులు ఆరా మస్తాన్ ను రెండున్నర గంటల పాటు ప్రశ్నించారు. సిట్ అధికారులు సాక్షిగా ఆరా మస్తాన్ వాంగ్మూలాన్ని రెండోసారి తీసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ తుదిదశకు చేరుకుందని ఆరా మస్తాన్‌అన్నారు. ఉన్నతస్థాయి అధికారులతో సిట్ వేశారు. గతంలో చెప్పిన విషయాలు మళ్లి అడిగారు.. అన్ని విషయాలు చెప్పానని వెల్లడించారు. ప్రభాకర్ రావు చెప్పిన అంశాలు క్రాస్ చెక్ చేసుకునేందుకు విచారణకు పిలిచారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ లో ముఖ్యమైన సాక్షులను విచారిస్తున్నారని మస్తాన్ చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడైన తెలంగాణ మాజీ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ టి ప్రభాకర్ రావును శుక్రవారం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ విడుదల చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు లొంగిపోయిన తర్వాత రెండు వారాల పాటు సిట్ విచారించిన మాజీ ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్) అధికారిని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ నుండి విడుదల చేశారు. ప్రభాకర్ రావును కస్టడీలో విచారించిన దానిపై సిట్ తన నివేదికను జనవరి 16న సుప్రీంకోర్టుకు సమర్పించనుంది.

సేవే చిరకాలం గుర్తుంటుంది

• కారేపల్లిలో క్రిస్మస్ వేడుకలలో వైరా ఎమ్మెల్యే

టీ మీడియా, డిసెంబర్ 26, సింగరేణి (కారేపల్లి):

సేవా మార్గమే చిరకాలం గుర్తుంటుందని, పదవులు అశాశ్వతమని వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాస్ నాయక్ అన్నారు. కారేపల్లిలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో సింగరేణి పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ ప్రేమ విందు వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజాభిష్టం అనుగుణంగా ఎన్నికల్లో నన్ను గెలిపించి ఎమ్మెల్యేగా చేశారని ప్రజా సమస్యలు పరిష్కరించేంతవరకు పాటుపడతానన్నారు. పాస్టర్ ఫెలోషిప్ అభ్యర్థన మేరకు కమ్యూనిటీ హాల్ స్థలం మార్చి నెలాఖరు వరకు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఏ .రమేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీఓ మల్లెల రవీంద్రప్రసాద్, ఎస్సై సాయిన్ని.నవిత, సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్(టోనీ),సర్పంచ్ లు బానోత్ హీరోలాల్, భూక్య రంజిత్‌కుమార్, పాస్టర్స్ తన్నీరు మధుసూదన్, కుమార,జి.ప్రేమ్ కుమార్, విలియం కేరి, జాన్ ప్రకాష్, జేమ్స్ చాకో, బాలరాజు, జాన్ ప్రకాష్, బాబురావు, ప్రసాద్, బాలక ృష?, అఖిల్. కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల భానోత్ దేవ్లాయక,దుగ్గినేని శ్రీనివాసరావు, బానోత్ రామ్మూర్తి, నర్సింగ్ శ్రీనివాసరావు, ఎండీ.యాకూబ్ అలీ, షేక్ షపీ పాల్గొన్నారు.

పేరుపల్లిలో ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

• చైతన్యంతోనే సమాజాభివృద్ధి

టీ మీడియా, డిసెంబర్ 26, సింగరేణి (కారేపల్లి):

కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పేరుపల్లిలో వారం రోజుల పాటు నిర్వహించిన శీతాకాల ఎన్ఎస్ఎస్ శిబిరం శుక్రవారం తో ముగిశాయి. వారం రోజుల పాటు గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు, ప్రజాచైతన్యం, వైద్యశిబిరాలు, ర్యాలీలు నిర్వహించారు. బాల్యవివాహాలు, ప్లాస్టిక్ వినియోగం, డ్రగ్స్ నియంత్రణపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ముగింపు సమావేశం ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారి ఆధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈ.నారాయణరావు, ఎస్సై సాయిన్ని నవిత లు మాట్లాడుతూ ప్రజా చైతన్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గ్రామాల్లో మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు జరుగుతున్నాయన్నారు. వాటిని అరికట్టటంతో యువత కీలక భూమిక పోషించాలన్నారు. ఈసందర్భంగా వాలంటీర్లకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. డాక్టర్ రాంబాబు అధ్వర్యంలో కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బానోత్ పద్మావతి, వైఎస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, బానోత్ వీరభద్రం, జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు పీ.సుధారాణి, టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

చందాలు వేసి రోడ్డు వేసుకున్న మహిళలు

• ఒక్క రోజులోనే కిలోమీటర్ రెడీ

టీ మీడియా, డిసెంబర్ 26.మయూర్ భంజ్ :

ఆ ఊరికి సరైన రోడ్డు, తాగు నీటి సదుపాయం లేదు. ఈ సమస్యలను పాలకులు, అధికారులకు విన్నవించి విసిగిపోయారు గ్రామస్థులు. దీంతో తమ కోసం తామే ఏదైనా చేయాలని నిర?యించుకున్నారు. ఈ క్రమంలో గ్రామంలోని మహిళలు, యువతులు అందరూ కలిసి కలిసి కిలోమీటర్ పొడవైన రోడ్డును ఒక్క రోజులోనే నిర్మించారు. ఈ రోడ్డు వేయడం కోసం గ్రామస్థులే చెరో కొంత విరాళాలు వేసుకున్నారు. ఈ ఘటన ఒడిశాలోని మయూర్ భంజ్ జిల్లాలో జరిగింది.

ఒక్క రోజులోనే రోడ్డు నిర్మాణం

మయూర్ భంజ్ జిల్లాలోని బదకులేవిరా గ్రామ పంచాయతీ పరిధిలోని ఘుమల్ గ్రామంలో దాదాపు 250కి పైగా కుటుంబాలు నివసిస్తున్నాయి. అక్కడ ఉన్న మూడు వార్డుల్లో 1,000 మందికి పైగా ఓటర్లు ఉన్నారు. అయినప్పటికీ ఈ గ్రామంలో రోడ్డు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలు కరవు అయ్యాయి. ఈ సమస్యలను అధికారులు, రాజకీయ నాయకుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. దీంతో విసిగిపోయిన గ్రామంలోని మహిళలు, యువతులు ఒక్క రోజులోనే ఘుమల్ నుంచి రంగమతియా గ్రామం వరకు రోడ్డును వేశారు.

అంబులెన్స్ లు ఊర్లోకి రాలేవుఘుమల్ గ్రామం నుంచి రంగమతియాకు వెళ్లే రోడ్డు అస్సలు బాగాలేదు. అంతా గుంతలమయం. వర్షాకాలం అయితే ఇంకా చెప్పాల్సిన అవసరం లేదు. రోడ్డంతా బురద నీరు, గుంతలతో నిండిపోతోంది. ఈ రోడ్డుపైనే గ్రామానికి చెందిన విద్యార్థులు స్కూల్ కు వెళ్లాల్సిన పరిస్థితి. ఇలాంటి ఇబ్బందికర పరిస్థితులను తట్టుకుని బురద నీటిలో ఆపసోపాలు పడుతూ పాఠశాలకు వెళ్తున్నారు స్టూడెంట్స్. ఎవరికైనా ఆరోగ్యం బాగోలేకపోతే అంబులెన్స్ గ్రామంలోకి రావడం కష్టమే అయిపోతుంది. సమీపంలోని రంగమతియా గ్రామానికి ప్రభుత్వ బస్సులు నడుస్తున్నాయి. కానీ రోడ్డు బాగోలేకపోవడంతో ఆ బస్సులు ఘుమల్ గ్రామానికి రావట్లేదు. దీంతో గ్రామస్థులు ఆస్పత్రికి వెళ్లాలన్నా, స్టూడెంట్స్ స్కూల్ కు వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు" అని ఘుమల్ గ్రామస్థులు తెలిపారు.

అధికారులకు విజ్ఞప్తి చేసినా ఫలితం లేదు

మెరుగైన రోడ్డు నిర్మించాలని అధికారులకు గ్రామస్థులు పదేపదే విజ్ఞప్తి చేసినా ఎటువంటి ఫలితం లేకపోయిందని ఘుమల్ గ్రామస్థులు తెలిపారు. దీంతో తామే స్వయంగా తమ గ్రామానికి రోడ్డు వేసుకోవాలని నిర?యించుకున్నామన్నారు. అందుకోసం ఊరులోకి ప్రతి ఇంటి నుంచి కొంత డబ్బును సేకరించామని స్పష్టం చేశారు. ఆ నగదుతో మహిళలు, యువతులు కలిసి ఘుమల్-రంగమటియాను కలిపే రహదారిని నిర్మించారని అన్నారు. ఆ తరువాత శాశ్వత కాంక్రీట్ రహదారిని నిర్మించాలని డిమాండ్ చేస్తూ జామ్దా బ్లాక్ బీడీఓ దేబాషిశ్ పాండాకు ఒక మెమోరాండం సమర్పించామని వెల్లడించారు.

తాగునీటి సమస్య కూడా వేధిస్తోంది!

అయితే ఘుమల్ గ్రామస్థులు రోడ్డు సమస్య తాత్కాలికంగా తీరినా, మరో సమస్య వారిని వెంటాడుతోంది. అదే తాగునీటి సంక్షోభం. ప్రభుత్వ పథకం కింద ఒక ఏడాది క్రితం ఆ ఊరికి పైపు లైన్లు వేసినప్పటికీ, నీటి సరఫరా ప్రారంభం కాలేదు. ప్రస్తుతం గ్రామస్థులు చెరువులు, ఇతర అసురక్షిత నీటి వనరులపై ఆధారపడుతున్నారు. దీంతో చాలా సార్లు గ్రామస్థులు అనారోగ్యం బారిన పడ్డారు. ఘుమల్ గ్రామంలోని తాగునీటి సమస్యను రాయరంగ్ పుర్ లోని గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం (%=ఔూ%) అసిస్టెంట్ ఇంజినీర్?కు నివేదిస్తానని, బస్సు సేవలను విస్తరించే విషయం రవాణా అధికారులతో చర్చించిన తర్వాత పరిష్కరిస్తామని జామ్దా బ్లాక్ బీడీఓ దేబాషిశ్ పాండా తెలిపారు.

నెత్తురోడిన జాతీయ రహదారి

(మొదటిపేజీ తరువాయి...)

నల్లగట్ల సమీపంలోని సబ్ స్టేషన్ వద్ద అదుపు తప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టి ఎదురుగా వస్తున్న సిజిఆర్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న గుండెరావు కులకర్ణి (46), శ్రావణ్ (21), ఇటికాడి నరసింహులు (30), సిద్ధప్ప (50) అక్కడక్కడే మృతిచెందగా శివ సాయి కులకర్ణి,, సిద్ధార్థ కులకర్ణి తీవ్రంగా గాయపడటంతో పోలీసులు నంద్యాల ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ నిజాం కాలేజీలో గుండేరావు కుమారులు సిద్ధార్థ, శివ సాయి చదువుతున్నారు. సిజిఆర్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు హైదరాబాద్ నుంచి పుదుచ్చేరికు వెళ్తుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. కాగా బస్సులోని ప్రయాణికులు క్షేమంగా బయటపడ్డారు. వారిని వేరే బస్సులో వారి గమ్య స్థానాలకు తరలించారు. కాగా వేగంతో బస్సును ఢీకొట్టడంతో టొయోటా క్వాలిస్ నుజ్జునుజ్జయింది. తిరుపతిలో క్యాటరింగ్ కోసం వెళ్లి కారులో తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కాగా సంఘటన విషయం తెలిసిన వెంటనే డీఎస్పీ ప్రమోద్, రూరల్ సీఐ రమణ, ఎస్సై వరప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు సంఘటన స్థలానికి చేరుకుని కారులో ఇరుక్కున్న మృతదేహాలను బయటకు తీశారు. 108 అంబులెన్స్ సాయంతో గాయపడిన వారిని నంద్యాల ఆసుపత్రికి తరలించారు. అలాగే మృతదేహాలను ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్రేన్ సాయంతో ప్రమాద వాహనాలను పక్కకు తొలగించారు. సంఘటన జరగడంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలగగా పోలీసులు భద్రత చర్యలు చేపట్టి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గుండె రావు కులకర్ణి క్యాటరింగ్ బిజినెస్ చేస్తాడు. కాగా ఈ ప్రమాదంలో తండ్రి గుండేరావు కులకర్ణి మృతిచెందగా కుమారుడు సిద్ధార్థ, శివ సాయి తీవ్రంగా గాయపడ్డారు.

ఎమ్మెల్యే అఖిలప్రియ తీవ్ర దిగ్భ్రాంతి

ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల గ్రామం సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి చెందిన ఘటనపై ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి తక్షణ వైద్య సాయం అందించాలని వైద్య అధికారులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పాలమూరు కార్యాచరణపై కేసీఆర్ దృష్టి

(మొదటిపేజీ తరువాయి...)

రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కూడా ఈ భేటీలో లోతైన చర్చ జరిగినట్లు సమాచారం. ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం వైఖరిపై పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలన్న దిశగా కేసీఆర్ కార్యాచరణ రూపొందిస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ ఫైర్ : కాగా ఇటీవల జరిగిన బీఆర్ఎస్ కార్యవర్గ సమావేశం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్? నిప్పులు చెరిగారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పాలమూరు ప్రాజెక్టుకు చేసిన ద్రోహంపైన చర్చించినట్లు తెలిపారు. సమైక్య రాష్ట్రంలో ఎక్కువ అన్యాయానికి గురైన జిల్లా పాలమూరేనని, 174 టీఎంసీల నీరు పాలమూరు జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టులకు రావాల్సి ఉందని మీడియా సమావేశంలో కేసీఆర్ అన్నారు. పాలమూరు జిల్లాలో కృష్ణా?నది 300 కిలో మీటర్లు ప్రవహించినా అప్పట్లో 30 వేల ఎకరాలకు సాగునీరు అందలేదని కేసీఆర్ వివరించారు. బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ముందు తాము చాలా వాదించి, ఉద్యమ సమయంలో పాలమూరుకు జరిగిన అన్యాయాన్ని వివరించినట్లుగా కేసీఆర్ తెలిపారు. రాష్ట్రాల మధ్య వివాదాలే పరిష్కరిస్తామని ట్రైబ్యునల్ చెప్పిందన్న కేసీఆర్? బచావత్ ట్రైబ్యునల్ పంపకాల్లో పాలమూరు గురించి స్పష్టంగా చెప్పారని ఇటీవల సమావేశంలో కేసీఆర్ పేర్కొన్నారు. పాలమూరు కోసం గంటెడు నీళ్లు అడిగిన వాళ్లే అప్పుడు లేరని కేసీఆర్ వివరించారు. 1974లో బచావత్ ట్రైబ్యునల్ 17 టీఎంసీలు జూరాలకు సుమోటోగా కేటాయించినా దాన్ని పట్టించుకున్నవారే లేరని ఆయన ధ్వజమెత్తారు.

మొదటికే ముప్పు వచ్చే పరిస్థితి : పాలమూరుపై కేంద్రాన్ని ఎండగట్టి పెద్దఎత్తున ఉద్యమిస్తామని బీఆర్ఎస్? అధినేత కేసీఆర్ ఇటీవల మీడియా సమావేశంలో తెలిపారు. భారీ బహిరంగ సభలు పెడుతున్నామని తాను సభలకు రానున్నట్లుగా వెల్లడించారు. ప్రభుత్వం నోరుమూసుకుని ఉంటే తామైనా పూనుకోవాలి కదా అని ఆయన అన్నారు. ఇవాళ్టి వరకూ ఒక కథ రేపటి నుంచి మరో కథ ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి కావాల్సినంత సమయం ఇచ్చామన్న కేసీఆర్?, మొదటికే ముప్పు వచ్చే పరిస్థితి ఉందని ఇక ఉద్యమించక తప్పదని అన్నారు. ఈ ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం ఉంది? అని ఆయన ప్రశ్నించారు. తానే స్వయంగా రంగంలోకి దిగాలని నిర?యం తీసుకున్నట్లు కేసీఆర్ ఇటీవల తెలిపారు.

పార్టీ కార్యకలాపాల్లో వేగం పెంచిన బీఆర్ఎస్ : ఇటీవల బీఆర్ఎస్ పార్టీ తమ తమ కార్యకలాపాల్లో వేగంపెంచింది. పార్టీ శ్రేణుల్ని ఉత్తేజితం చేసే దిశగా ఆ పార్టీ అధినేత కేసీఆర్ వ్యూహం రచించినట్లు తెలుస్తోంది. ఇటీవల వెలువడిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కూడా ఆ పార్టీకి కొంత ఊరట నిచ్చినట్లుగా కనిపిస్తోంది. తాజాగా నాలుగు జిల్లాల ముఖ్య నాయకులతో ఆ పార్టీ అధినేత సమావేశం నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

తెలంగాణ రైతుభరోసా పథకం

(మొదటిపేజీ తరువాయి...)

మ్యాపింగ్ ఉపయోగపడుతుంది. మ్యాపింగ్ ప్రక్రియ అనేది ఫీల్డ్ డేటాను రికార్డులతో ధ్రువీకరించేందుకు మాత్రమే.

రైతు భరోసా పథకం కింద గతేడాది దాదాపు రూ.8,500 కోట్ల నుంచి రూ.9వేల కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం. ఈ పథకం విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి షరతులను విధించలేదు. రైతులు రబీ/ఖరీఫ్ కాలాల్లో ఆయా పంటలు పండించవచ్చు. అలాంటి వారు కూడా ఈ రైతుభరోసాకు అర్హులే. ఒక సీజన్‌లో ఒకే పంట పండించిన రైతులకు కూడా ఆర్థిక సహాయం అందిస్తున్నాం. అర్హులైన వారికి రెండు సీజన్లకు ఎకరానికి రూ.12 వేలు చొప్పున అందుతుంది.

అభ్యంతరాలుంటే ఇలా చేయండి

ఒకవేళ జాబితా నుంచి పేర్లు తొలగించినా, అభ్యంతరాలు ఏమైనా ఉన్నా వివరణ కోసం రైతులు జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి రెవెన్యూ(డీఆర్వో) అధికారులను సంప్రదించవచ్చు. గతేడాది ముఖ్